janodaya

# జనోదయ

RNI No - APTEL/2022/81596

కరీంనగర్ శనివారం 10.01.2026 సంపుటి : 03 సంచిక : 40 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Saturday 10.01.2026 Volume: 03 Issue 40 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## నోటిఫికేషన్లు ఏవీ అని నిలదీసినందుకు లాఠీఛార్జా?



6

# పంచాయితీలు వద్దు

## తెలంగాణకు నీళ్లే కావాలి

- పక్క రాష్ట్రాల పరస్పర సహకరం అవసరం
- నీటి ప్రాజెక్టుల వివాదాలపై సీఎం రేవంత్

కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఈ-సిటీలో సుజెన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా యూనిట్ ప్రారంభోత్సవంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రానికి పంచాయితీ కావాలా?, నీళ్లు కావాలా? అని అడిగితే తాను నీళ్లే కావాలని కోరుకుంటానని స్పష్టం చేశా రు. వివాదం కావాలా?, పరిష్కారం కావాలా? అని అడిగితే పరిష్కారమే కావాలని కోరుకుంటానని ఆయన అన్నారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామ రస్యంగా పరిష్కరించుకుందా మని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచన

2



## 50 శాతం రాయితీతో సాగు యంత్రాలు

'వ్యవసాయ యాంత్రీకరణ' పునఃప్రారంభం

సంక్రాంతి నుంచి ప్రక్రియ షురూ

రెండు పథకాలను ప్రారంభించిన మంత్రులు తుమ్మల, ఉత్తమ్



**కొత్తగూడెం, జనవరి 9 :** ప్రభుత్వం రైతులకు సంక్రాంతి కాను కగా వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునఃప్రారంభిం చింది. కొన్నేళ్లుగా నిలిచిపోయిన ఈ పథకాన్ని పునరుద్ధరి స్తూ, 1,31,182 వ్యవసాయ పరికరాలను 50 శాతం రా యితీతో అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ. 101.93 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో శుక్రవారం జరిగిన 'రైతుమేళా' కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద రోటావేటర్లు, బ్యాటరీ స్ప్రేయ ర్లు, కల్టివేటర్లు, పవర్ టిల్లర్ల వంటి సుమారు 15 రకాల యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. సంక్రాంతి నుంచే ఈ పరికరాల పంపిణీ ప్రక్రియ మొదలు కానుందని మంత్రి తుమ్మల తెలిపారు. దీని వల్ల సాగు సమ యం తగ్గడమే కాకుండా, రైతులకు ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాల వారీ గా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఎంపిక ప్రక్రియ ప్రారంభించిన అధికారులు మొత్తం 1.31 లక్షల పరికరాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నల్గొండ జిల్లాలో అత్యధికంగా 10,715 యూనిట్లు, సంగారెడ్డిలో 7,883 యూనిట్ల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేశారు.

## 28 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 28న ప్రా రంభం కానున్నాయి. కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ఆదివా రం ప్రవేశపెడతారు. సమావేశాల ప్రారంభ రోజైన 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు గంటల పాటు ప్రసంగిస్తారని సమావేశాల తాత్కాలిక షెడ్యూ ల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. మరునాడు బీటింగ్ రీట్రీట్ వేడుక ఉండటంతో జనవరి 29న రెండు సభలు సమావేశం కావు. 30న జరిగే సమావేశంలో ఆర్థిక సర్వేను సభలో ప్రవేశపెడతారు. జనవరి 31న రెండు సభలు సమావేశం కావు. ఫిబ్రవరి 1న ఆదివా రం సభలో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. రాష్ట్రపతి ప్ర సంగం, కేంద్ర బడ్జెట్‌పై ధన్యవాద తీర్మానంపై చర్చల తర్వా త ఫిబ్రవరి 13న పార్లమెంట్ దాదాపు నెల రోజుల పాటు వాయిదా పడుతుంది. పార్లమెంట్ మార్చి 9న తిరిగి సమావే శమై ఏప్రిల్ 2న గురువారం ముగుస్తుంది.

# బొగ్గు స్కామ్‌లో అమిత్ షా!





2

ఈడీ దాడులపై భారీ నిరసన

నన్ను బెదిరించొద్దు..

మీ గుట్టు మొత్తం విప్పుతా

ఆ స్కామ్ సొమ్ము మీకే చేరింది

నా వద్ద పెన్‌డ్రైవ్ సాక్ష్యలున్నాయి

అమిత్ షాకు మమత హెచ్చరిక

తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ వ్యూహకర్త ఐ-ప్యాక్‌పై ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాడులు జరపడంపై పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై శుక్రవారం విరుచుకుపడ్డారు. తనపైన, తన ప్రభుత్వం పైన ఓ స్థాయికి మించి ఒత్తిడి పెంచితే బొగ్గు కుంభకోణంలో అమిత్ షా పాత్ర కు సంబంధించి తన వద్ద ఉన్న ఆధారా లను బయటపెట్టవలసి వస్తుందని మమత హెచ్చరించారు.

డీజీపీ శివధర్‌రెడ్డికి

## హైకోర్టులో ఊరట

డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం



2

# బొగ్గు స్కామ్‌లో అమిత్ షా!

**ఈడీ దాడులపై భారీ నిరసన**

**నన్ను బెదిరించొద్దు..**

**మీ గుట్టు మొత్తం విప్పుతా**

**ఆ స్కామ్ సొమ్ము మీకే చేరింది**

**నా వద్ద పెన్‌డ్రైవ్ సాక్ష్యలున్నాయి**

**అమిత్ షాకు మమత హెచ్చరిక**



**న్యూఢిల్లీ, జనవరి 9:** తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ వ్యూహకర్త ఐ-ప్యాక్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాడులు జరపడంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై శుక్రవారం విరుచుకుపడ్డారు. తనపైన, తన ప్రభుత్వంపైన ఓ స్థాయికి మించి ఒత్తిడి పెంచితే బొగ్గు కుంభకోణంలో అమిత్ షా పాత్రకు సంబంధించి తన వద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టవలసి వస్తుందని మమత హెచ్చరించారు. ఈడీ దాడుల నునిరసిస్తూ కోల్‌కతాలో శుక్రవారం జరిగిన ప్రదర్శనసుద్దేశించి మమత ప్రసంగిస్తూ నా దగ్గర పెన్ డ్రైవ్‌లు ఉన్నాయి. నా పదవిపైన ఉన్న గౌరవంతో ఇప్పటి వరకూ మౌనంగా ఉన్నాను. నా సహనాన్ని పరీక్షించకండి. మీ గుట్టంతా బయటపెడతా. దాన్ని చూసి యావద్దేశం షాకయిపోతుంది అంటూ అమిత్ షాను ఉద్దేశించి హెచ్చరించారు.పీఎంఎల్ఏ కింద దర్యాప్తు చేస్తున్న అక్రమ బొగ్గు గని కేసుకు సంబంధించి ఐ-ప్యాక్ కార్యాలయం, సంస్థ అధిపతి ప్రతీక్ జైన్ కార్యాలయంపైన గురువారం ఈడీ దాడులు నిర్వహించింది. ఈడీ సోదాలు జరుగుతున్న సమయంలో పోలీసులు, ఇతర అధికారులను వెంటపెట్టుకుని ఆ రెండు కార్యాలయాలకు వెళ్లిన మమతా బెనర్జీ కొన్ని ఫైళ్లు, పెన్ డ్రైవ్‌లతో బయటకు రావడం ఉద్రిక్తతకు దారి తీసింది. తన పార్టీకి చెందిన ఎన్నికల వ్యూహాలకు సంబంధించిన కీలక వివరాలు ఈ ఫైళ్లలో ఉన్నట్లు మమత వెల్లడించారు. ఈడీ దర్యాప్తులో జోక్యం చేసుకోవడంపై వస్తున్న విమర్శలను మమత ప్రస్తావిస్తూ సోదాలు నిర్వహిస్తున్న ఈడీ అధికారులను అడ్డుకుని తానేమీ తప్పు చేయలేదని సమర్థించుకున్నారు. పార్టీ అధినేత్రి హోదాలో తాను అక్కడికి వెళ్లానని, మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సమయంలో తన పార్టీ ఎన్నికల వ్యూహాన్ని ఈడీ నుంచి కాపాడుకోవలసిన హక్కు తనకు ఉందని ఆమె చెప్పారు. బొగ్గు కుంభకోణానికి సంబంధించిన అక్రమ సొమ్మంతా కేంద్ర హోం మంత్రి అమిత్ షాకే వెళ్లిందని ఆమె ఆరోపించారు. బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎంపీ జగన్నాథ్ సర్కార్ ద్వారా ఈ డబ్బు చేతులు మారిందని ఆమె చెప్పారు.జగన్నాథ్ సర్కార్‌ని బందిపోటుగా పేర్కొన్న మమత బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన సువేందు అధికారిని గద్దార్‌గా, అమిత్‌షాకు దేవుడిచ్చిన కొత్త కొడుకుగా అభివర్ణించారు. బొగ్గు స్మగ్లింగ్‌ను అడ్డుకోవడంలో విఫలమైన బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్‌కు బొగ్గు కుంభకోణంలో ఉన్న పాత్ర ఏమిటని ఆమె అమిత్ షాని ప్రశ్నించారు. కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా తనపైన, తన ప్రభుత్వంపైన ఒత్తిడి పెంచితే బొగ్గు కుంభకోణానికి సంబంధించి అమిత్ షా పాత్రను ఆధారాలతోసహా బయటపెడతానని, తన వద్ద సాక్ష్యలుగా పెన్‌డ్రైవ్‌లు ఉన్నాయని మమత హెచ్చరించారు. ఐ-ప్యాక్ కార్యాలయాలపై ఈడీ దాడులను నిరసిస్తూ శుక్రవారం ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతా వీధుల్లో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా ఆమె తన బలనిరూపణకు అవకాశంగా ఈ ర్యాలీని ఉపయోగించుకున్నారు. రాజకీయ కక్షసాధింపు కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను నరేంద్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటున్నదంటూ నినాదాలు చేస్తూ 8బీ బస్టాండు నుంచి హజ్రా మోర్ వరకు మమతతో పాటు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాదయాత్ర చేశారు.

**హైకోర్టులో రచ్చ.. జడ్జి వాకౌట్**

ఐ-ప్యాక్ కార్యాలయాలపై ఈడీ దాడులకు సంబంధించి కేసుల విచారణ సందర్భంగా కలకత్తా హైకోర్టులో శుక్రవారం నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇరు పక్షాలకు చెందిన న్యాయవాదులు పరస్పరం తోసుకోవడంతో కోర్టు హాలులో గందరగోళం ఏర్పడి విచారణ ప్రారంభం కావడానికి ముందే న్యాయమూర్తి కోర్టు హాలు నుంచి వాకౌట్ చేశారు. న్యాయమూర్తి జస్టిస్ సువ్రా ఘోష్ పదేపదే హెచ్చరించిన ప్పటికీ కోర్టు హాలులో పరిస్థితి అదుపు లోకి రాకపోవడంతో న్యాయవాదులకు తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. ఈ కేసుతో సంబంధం లేని న్యాయవాదులు ఐదు నిమిషాల్లో కోర్టు హాలును ఖాళీ చేయాలని, లేనిపక్షంలో తానే వెళ్లిపోతానని ఆమె హెచ్చరించారు. ఎవరు కోర్టు హాలులో ఉండాలో, ఎవరు వెళ్లిపోవాలో తెల్చుకోలేక న్యాయవాదులు వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి మరింత దిగజారింది. తన హెచ్చరికలను సైతం న్యాయవాదులు ఖాతరు చేయకపోవడంతో న్యాయమూర్తి కేసు తదుపరి విచారణను జనవరి 14వ తేదీకి వాయిదా వేసి కోర్టు హాలు నుంచి నిష్క్రమించారు. దీంతో ఈడీ, తృణమూల్ కాంగ్రెస్ దాఖలు చేసిన రెండు కేసుల విచారణ జనవరి 14వ తేదీకి వాయిదా పడింది.

## డీజీపీ శివధర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట


**డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం**



తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

**హైదరాబాద్, జనవరి 9:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది. రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్‌సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజ్ సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110



మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy


# పంచాయితీ వద్దు.. తెలంగాణకు నీళ్లే కావాలి

**వివాదాలు వద్దు..**

**పరస్పర సహకారం అవసరం**

**సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 9:** కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఈ-సిటీలో సుజెన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా యూనిట్ ప్రారంభోత్సవంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రానికి పంచాయితీ కావాలా?, నీళ్లు కావాలా? అని అడిగితే తాను నీళ్లే కావాలని కోరుకుంటానని స్పష్టం చేశారు. వివాదం కావాలా?, పరిష్కారం కావాలా? అని అడిగితే పరిష్కారమే కావాలని కోరుకుంటానని ఆయన అన్నారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోకపోతే సమస్యలు పరిష్కారం కావని చెప్పుకొచ్చారు. ఇందుకోసం పక్క రాష్ట్రంతో చర్చలు కొనసాగుతాయని తెలిపారు. ఏపీ అయినా, కర్ణాటక అయినా, తమిళనాడు అయినా, మహారాష్ట్ర అయినా.. పక్క రాష్ట్రాలతో వివాదాలు కోరుకోవడం లేదని, పరస్పర సహకారమే కోరుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య పాల్గొన్నారు.



# గాంధారి ఖిల్లా రహస్యం..

**నేటి నాయకపోడులకు ఉన్న చారిత్రక బంధం? ఇదే (600 ఏళ్ల నాటి శాసనం ద్వారా ఆదిమ తెగ రాజవంశ మూలాలను తవ్విన చరిత్రకారుడు)**

తెలంగాణ చారిత్రక భూపటంలో మంచిర్యాల జిల్లాలోని గాంధారి ఖిల్లా ఒక అద్భుతమైన ఏకశిలా సౌధం మాత్రమే కాదు, అది ఒక ఆదిమ గిరిజన తెగ అస్తిత్వానికి సజీవ సాక్ష్యం. సుమారు ఎనిమిది వందల ఏళ్ల క్రితం ఒకే కొండ రాయిని మలిచి నిర్మించిన ఈ దుర్భేద్యమైన కోట అసలు నిర్మాతలు ఎవరు, దీని వెనుక ఉన్న చారిత్రక సత్యాలేమిటి అనే రహస్యాలను ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ సత్యనారాయణ ద్యావనపల్లి తన అన్వేషణ ద్వారా వెలుగులోకి తెచ్చారు. 1990లో పురావస్తు శాఖ గుర్తించిన ఒక శాసనాన్ని ఆయన లోతుగా అధ్యయనం చేసి పరిష్కరించడంతో, పద్మనాయక వంశానికి మరియు నేటి నాయకపోడు (నాయక) ఆదిమ గిరిజన తెగకు మధ్య ఉన్న విడదీయలేని అనుబంధం శాస్త్రీయంగా నిరూపితమైంది. పల్లాలు, గుట్టల మధ్య దాగి ఉన్న ఈ చారిత్రక సత్యం, మధ్యయుగ తెలంగాణ సామాజిక పరిణామాలకు ఒక కొత్త అర్థాన్ని ఇచ్చింది.

చరిత్ర గమనంలో క్రీస్తు శకం 1384 నుండి 1399 మధ్య కాలం అత్యంత కీలకమైనది. ఆ సమయంలో తెలంగాణ ప్రాంతాన్ని పద్మనాయకులు పాలిస్తున్నారు. ఈ శాసనాన్ని వేయించిన శ్రీ పెద్దిరాజు అనంతరాజు, నాయక తెగకు చెందిన అత్యంత శక్తివంతమైన యోధుడు మరియు పాలకుడు. ఆయన కేవలం పాలకుడు మాత్రమే కాదు, గొప్ప దైవచింతన కలిగిన వ్యక్తి కూడా. కంచి వంటి దక్షిణ భారత క్షేత్రాల నుండి వచ్చిన వైష్ణవ సాధువుల ప్రభావంతో, ఆ కాలంలో పద్మనాయక రాజులు వైష్ణవ సంప్రదాయాన్ని స్వీకరించారు. దీనికి అనుగుణంగానే క్రీస్తు శకం 1403లో (స్వభాను సంవత్సరం) పెద్దిరాజు అనంతరాజు గాంధారి కొండపై రఘునాయకులైన శ్రీరామచంద్రుని ప్రీత్యర్థం హనుమంతుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంలోనే విగ్రహం ఇరువైపులా 'తిరుమణి నామాలు' అని పిలవ బడే వైష్ణవ చిహ్నాలను చెక్కించారు. ఈ చారిత్రక ఆధారమే నేటి నాయకపోడులను 'తిరుమణి దారులు'గా గుర్తించడానికి పునాది వేసింది.

చరిత్ర గమనంలో అనేక రాజ్యాలు అంతరించిపోయినా, గాంధారి ఖిల్లా వైభవం, దానిని పాలించిన నాయక రాజుల వారసత్వం నేటికీ ఆదిమ గిరిజన తెగ అయిన నాయకపోడుల రూపంలో సజీవంగా ఉంది. ఒకప్పుడు కోటలను రక్షించి, రాజ్యాలను ఏలిన ఈ వీర జాతి, కాలక్రమేణా సామాజిక మార్పుల వల్ల అడవులకు పరిమితమై ఆదిమ గిరిజనులుగా గుర్తించబడినప్పటికీ, వారి మూలాలు మాత్రం గొప్ప రాజవంశానికి చెందినవేనని గాంధారి శాసనం నిరూపిస్తోంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆరు వందల ఏళ్ల క్రితం శాసనం వేయించిన పెద్దిరాజు అనంతరాజు వారసులు ఇప్పటికీ ఆ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. వారి పేర్లలో 'పెద్ది' లేదా 'పెద్దులు' అనే గౌరవప్రదమైన పదం కొనసాగుతుండటం ఒక విశేషం. గాంధారి జాతరలో ప్రధాన పూజారిని 'పెద్దులు' అని పిలవడం, వారి పూర్వీకులైన పెద్దిరాజు పట్ల ఆ తెగకు ఉన్న గౌరవానికి నిదర్శనం. సాంస్కృతిక పరంగా చూస్తే, నాయకపోడులు నేటికీ ఆచరిస్తున్న 'రణం కుడుపు' అనే సంప్రదాయం వారి వీరత్వానికి చిహ్నం. పద్మనాయక రాజుల కాలంలో యుద్ధంలో మరణించిన వీరులను స్మరిస్తూ, వారి త్యాగానికి గుర్తుగా నిర్వహించే ఈ క్రతువు, కేవలం ఈ ఆదిమ తెగకు మాత్రమే పరిమితమైనది. ఇది వారిని ఇతర సామాజిక వర్గాల నుండి వేరు చేయడమే కాకుండా, వారిని నిజమైన పద్మనాయక వారసులుగా ధృవీకరిస్తోంది. పెద్దిరాజు భార్య పెద్దమ్మ కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని, కోటలోని ఆలయాలను పునరుద్ధరించిందని జానపద గాథలు చెబుతున్నాయి. దీనిని బట్టి 15వ శతాబ్దపు ఆరంభంలోనే ఈ ఆదిమ తెగ ఒక సుసంపన్నమైన సంస్కృతికి, ఆధ్యాత్మికతకు నిలయంగా ఉండేదని తెలుస్తోంది. కోటలో నాగశేషుడు, శివుడు, హనుమంతుడు, కాలభైరవుడు వంటి ఏకశిలా విగ్రహాలు ఆనాటి శిల్పకళా వైభవానికి నిదర్శనం. నాయకపోడుల సామాజిక జీవనంలో పద్మనాయక వారసత్వం అనేది కేవలం అధికారం గురించి మాత్రమే కాదు, అది ఒక జాతి ఆత్మగౌరవంతో ముడిపడి ఉంది. శతాబ్దాల తరబడి అడవి బిడ్డలుగా, కొండ కోనలను రక్షించే కావలికారులుగా ఉన్న వీరు, తమ పూర్వీకుల రాజసంస్కృతిని మరువలేదు. తమ కులదైవాలను కొలిచే పద్ధతుల్లో, వీరగాథలను వినిపించే తీరులో ఆ ప్రాచీన పరాక్రమం నేటికీ కనిపిస్తుంది. గాంధారి ఖిల్లా పైన ఉన్న ప్రతి రాయి, ప్రతి చెక్కడం ఈ ఆదిమ తెగ మూలాలను చాటుతుంటాయి. ఈ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, కొండల అమరిక కూడా ఆ కాలపు నాయక రాజుల యుద్ధ తంత్రానికి అనుగుణంగానే మలచబడ్డాయి. ఇది వారి మేధోశక్తికి, నిర్మాణ నైపుణ్యానికి పరాకాష్ట. శత్రువుల రాకను గమనించే నగారా గుండు ఆనాటి రక్షణ వ్యూహాలకు అద్దం పడుతుంది.

లోతుగా విశ్లేషిస్తే, ఈ నాయక రాజుల పాలన కేవలం రక్షణకు మాత్రమే పరిమితం కాలేదు, అది అడవి వనరుల సముచిత వినియోగానికి, పర్యావరణ సమతుల్యతకు ఒక గొప్ప నమూనాగా నిలిచింది. పద్మనాయక రాజులు తమ పరిధిలోని గిరిజన ప్రాంతాలను కేవలం పన్నుల కోసం కాకుండా, వ్యూహాత్మక సైనిక కేంద్రాలుగా మలుచుకున్నారు. నాయకపోడులు తమ సహజమైన మెరుపు దాడి యుద్ధ నైపుణ్యాలతో శత్రువులకు సింహస్వప్నంగా మారారు. గాంధారి ఖిల్లాపై చెక్కబడిన శిల్పాలు, అక్కడ నిర్మించబడిన నీటి గుండాలు ఆనాటి సాంకేతిక తెలివితేటలకే కాకుండా, ఒక సంపూర్ణ స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యవస్థకు అద్దం పడుతున్నాయి. ఎత్తైన గుట్ట పైన ఉన్నప్పటికీ, ఎండాకాలంలో కూడా నీరు ఇంకిపోని 'నవతుల బావులు' ఆనాటి జల సంరక్షణ పద్ధతులకు సాక్ష్యం. రాచకొండ కేంద్రంగా సాగిన నాయకపోడుల పరిపాలన తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. శత్రుదుర్భేద్యమైన కొండలు, లోయల మధ్య విస్తరించిన రాచకొండ సామ్రాజ్యం ఆనాడు నాయక రాజుల వ్యూహాత్మక చతురతకు నిదర్శనంగా నిలిచింది.



తెలంగాణ చారిత్రక భూపటంలో మంచిర్యాల జిల్లాలోని గాంధారి ఖిల్లా ఒక అద్భుతమైన ఏకశిలా సౌధం మాత్రమే కాదు, అది ఒక ఆదిమ గిరిజన తెగ అస్తిత్వానికి సజీవ సాక్ష్యం. సుమారు ఎనిమిది వందల ఏళ్ల క్రితం ఒకే కొండ రాయిని మలిచి నిర్మించిన ఈ దుర్భేద్యమైన కోట అసలు నిర్మాతలు ఎవరు, దీని వెనుక ఉన్న చారిత్రక సత్యాలేమిటి అనే రహస్యాలను ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ సత్యనారాయణ ద్యావనపల్లి తన అన్వేషణ ద్వారా వెలుగులోకి తెచ్చారు.

ఈ కొండలనే తమ కోటలుగా మలుచుకున్న నాయకపోడులు, ప్రకృతి సిద్ధమైన రక్షణ కవచాల మధ్య సుస్థిరమైన పాలనను అందించారు. ఈ ప్రాంతంలో కొలువై ఉన్న మైసమ్మ తల్లిని వారు తమ కులదైవంగా, రాజ్య రక్షకురాలిగా ఆరాధించేవారు. యుద్ధానికి వెళ్లే ముందు నాయక వీరులు మైసమ్మ తల్లికి రక్తాన్ని తర్పణంగా ఇచ్చి 'రణం కుడుపు' నిర్వహించేవారని, ఆ తల్లి మహిమ వల్లనే వారు ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా శత్రువులను జయించేవారని జానపద గాథలు చెబుతున్నాయి. నేటికీ రాచకొండ పరిసరాల్లో ఉన్న గుట్టలు, శిథిలమైన కట్టడాలు ఆనాటి పాలకుల పౌరుషాన్ని చాటిచెబుతుండగా, మైసమ్మ తల్లి భక్తుల పాలిట కల్పవల్లిగా, మహిమాన్విత దేవతగా పూజలందుకుంటోంది. ఈ కొండ కోనల్లో ప్రతి రాయి ఆనాటి నాయక రాజుల రాజసంస్కృతిని, ఆధ్యాత్మిక నిష్ఠను మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863



---


మహిళా సర్పంచ్‌ను
## దూషించిన వ్యక్తిపై కేసు

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 9:**
నెన్నల్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన పోతురాజుల సురేష్ అనే వ్యక్తి మద్యం మత్తులో స్థానిక సర్పంచ్ జాడి లక్ష్మి, ఆమె భర్త నారాయణపై అసభ్య పదజాలంతో దూషించడంతో అతనిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. మహిళా సంఘ భవనం కోసం రెవెన్యూ అధికారులతో కలిసి భూమిని పరిశీలిస్తున్న సమయంలో పోతురాజుల సురేష్ మద్యం మత్తులో దూషించినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

## చైనా మాంజా వాడితే చర్యలు

ఎస్ఐ కిరణ్ కుమార్

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 9:**
సంక్రాంతి పండగలో గాలిపటాలు ఎగరేసేందుకు చైనా మాంజాలు వాడితే చర్యలు తప్పవని బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ సిహెచ్ కిరణ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం బెల్లంపల్లి కాల్టెక్స్ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేశారు. చైనా మాంజా వినియోగం వల్ల గొంతులు తెగే ప్రమాదం ఉందన్నారు. జంతువులు, పక్షులు మృతి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



నిషేధిత మాంజాలు విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా దేవాపూర్, కాసిపేట, తాండూర్, భీమిని, నెన్నల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఎస్ఐలు, బ్లూకోర్ట్ సిబ్బంది నిషేధిత చైనా మాంజా వాడొద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.



# వ్యాపారులను బెదిరించిన ముగ్గురు అరెస్టు

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి**

ఎయిర్టెల్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులను బెదిరించిన కేసులో డిస్ట్రిబ్యూటర్ చేసిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కోరుట్ల సీఐ సురేష్ బాబు తెలిపారు. ఈ నెల 6 కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు వివరాలను సీఐ సురేష్ బాబు వెల్లడించారు. కోరుట్లలో ఎయిర్టెల్ నెట్వర్క్ సర్వీసెస్ నిర్వహించే ఉద్యోగస్తులను కొంతమంది కోరుట్ల మొబైల్ అసోసియేషన్ పేరుతో ఎయిర్టెల్ నిర్వాహకులు ఇక్కడ బిజినెస్ నిర్వహించాలంటే మొబైల్ అసోసియేషన్ కి రూ. 10 లక్షలు ఇస్తేనే ఇక్కడ బిజినెస్ నిర్వహించాలని, లేకుంటే ఇక్కడ బిజినెస్ చేయకుండా చేస్తామని తుపాకులు, కత్తులతో వీడియో కాల్ చేసి బెదిరించారని పేర్కొన్నారు. దానికి భయపడి వారు 30 వేల రూపాయలని కూడా ఈ వ్యక్తులకి ఆన్లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా పంపించారన్నారు. ఎయిర్టెల్ డివిజనల్ డిస్ట్రిబ్యూటర్ అయిన దండ బోయిన అరుణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్త శివకుమార్, భోగ శ్రీనివాస్, అడ్డగట్ల సురేష్ అనే ముగ్గురు వ్యక్తుల పైన కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డిఎస్పి ఏ.రాములు ఆధ్వర్యంలో కోరుట్ల సిఐ బి.సురేష్ బాబు, కోరుట్ల ఎస్సై ఎం.చిరంజీవిలు రెండు బృందాలుగా ఏర్పడి గురువారం ఈ బెదిరింపులకి పాల్పడ్డ ఈ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక ఎయిర్ గన్ రైఫిల్, ఒక ఎయిర్ గన్ పిస్టల్, ఒక తల్వార్, మూడు చిన్న కత్తులని, వీడియో కాల్ చేయడానికి ఉపయోగించిన సెల్ ఫోన్ లని స్వాధీనపరచుకొని వారిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎవరైనా కోరుట్ల పట్టణంలోని వ్యాపారస్తులను, రియాల్టర్లను, రైస్ మిల్లర్ యజమానులను బెదిరింపుల పేరుతో డబ్బుల వసూళ్లకు పాల్పడినట్లతే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసు కొని రౌడీషీట్లు ఓపెన్ చేసి, పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేశ్ బాబు తెలిపారు.



# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**బూరుగుపల్లి సర్పంచ్ దూలం కళ్యాణ్**

**గంగాధర, జనోదయ**

గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అవగాహన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న అంగన్‌వాడీ సేవలను మహిళలు, తల్లులు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవాలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలని సూచించారు. రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ఈ సభలో గంగాధర ఐసీడీఎస్ సీడీపీఓ నర్సింగ రాణి పాల్గొని మాట్లాడుతూ, అంగన్‌వాడీ ద్వారా అందుతున్న అన్ని సేవలను అర్హులైన మహిళలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అన్నదాస్ తిరుపతి, వార్డు మెంబర్లు, సూపర్వైజర్ రేణుక, స్కూల్ హెచ్ఎం శ్రీలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు స్వయం ప్రభ, సుజాత, తల్లులు పాల్గొన్నారు.



# వంతెనల నిర్మాణాలకు ప్రతిపాదనలు



**జనోదయ, మందమర్రి జనవరి 9:**

మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో వాగులపై వంతెనల నిర్మాణాలకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ మేరకు శుక్రవారం గ్రామంలో సర్పంచ్ బచ్చలి రాముడు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు నూతన వంతెనల నిర్మాణాల ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బచ్చలి రాములు మాట్లాడుతూ వర్షా కాలంలో గ్రామస్తులు వాగులు ఉప్పొంగి ప్రవహించడం మూలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామస్తుల ఇబ్బందులను తొలగించేందుకు వంతెనల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అయితే ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఇసాక్, కార్యదర్శి శ్రావ్య, ఉప సర్పంచ్ ఎంబడి సతీష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


# ఎన్ టీవీ రిపోర్టర్ పై దుర్భాషలాడటం అమానుషం

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 9:**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎన్ టివి రిపోర్టర్‌గా పనిచేస్తున్న అందుగుల రమేష్ ను ఫోన్‌లో కాంగ్రెస్ నాయకులు కారుకూరి రాంచందర్ అసభ్యంగా దుర్భాషలాడడం అవమానుషమని బి ఆర్ ఎస్ నాయకులు బత్తుల సుదర్శన్, నూనేటి సత్యనారాయణలు అన్నారు. శుక్రవారం సాయంత్రం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. వాస్తవాలు ప్రజలకు తెలిపే క్రమంలో వార్తలు రాస్తున్న పాత్రికేయులపై కాంగ్రెస్ నాయకులు అసభ్యకర రీతిలో దూషించడమే గాక వారి కుటుంబ సభ్యులను కించపరిచే వాక్యాలు చేయడం సరైంది కాదన్నారు. నాయకులు రామచందర్ వైఖరి పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందన్నారు. దుర్భాషలాడిన రాశీచందర్ ఎన్ టీవీ రిపోర్టర్ రమేష్‌కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే జర్నలిస్టుల పోరాటానికి బీ ఆర్ ఎస్ పార్టీ మద్దతు నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో బీ ఆర్ ఎస్ నాయకులు సుందర్ రావు, వాజిద్ , ఉస్మాన్, లడ్డు, ఆకులసాయి, రవితేజ, టీబీజీకేఎస్ నాయకులు దాసరి శ్రీనివాస్, బడికెల రమేష్ లు పాల్గొన్నారు.







# బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జనోదయ :మంచిర్యాల ప్రతినిధి**

బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, బాలల సంక్షేమ కమిషన్ చైర్మన్ మహమ్మద్ వహీద్‌లతో కలిసి సంక్షేమ శాఖల అధికారులు, పోలీసు, కార్మిక, విద్య, వైద్య-ఆరోగ్య, పౌర సంబంధాల శాఖల అధికారులతో ఆపరేషన్ స్మైల్ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడి వారికి మంచి భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు, బాల కార్మికులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. కార్మిక శాఖల అధికారులు బృంద సభ్యులతో కలిసి పరిశ్రమలు, దుకాణాలు, నిర్మాణ ప్రాంతాలు ఇతర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులను గుర్తించాలని తెలిపారు. 14 సంలలోపు వయసు కలిగి బాల కార్మికులు పని చేస్తున్నట్లుగా గుర్తించినట్లయితే సంబంధిత సంస్థల యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, బాధిత బాలలకు నష్టపరిహారం అందించాలని తెలిపారు. బాల్యవివాహాలను నిర్మూలించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే తెలిస్తే



సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. గుర్తించబడిన బాల కార్మికులకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో ఆపరేషన్ స్మైల్ నిర్వహించడం జరుగుతుందని, ఇటుక బట్టీలలో పనిచేసే వారి పిల్లలను పాఠశాలలో చేర్పించడం, అవసరమైన పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్. దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, బాలల పరిరక్షణ కమి టీ అధికారి ఆనంద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రంగవల్లులు ఆదరంగా...

# మహిళలు మురవంగా..

**బెల్లంపల్లిలో అలరించిన ముగ్గుల పోటీలు**

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 9:**

బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దత్తాత్రేయ మెడికల్, గురు రాఘవేంద్ర పెయింట్స్ సహకారంతో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు అలరించాయి. మహిళలు వేసిన రంగు రంగుల రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ప్రతి ఏడాది లాగే శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ముగ్గుల పోటీలకు వేదికైంది. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు ఎంతో ఆసక్తితో ఆనందంగా రంగవల్లులను తీరొక్క చిరుధాన్యాలు, సంక్రాంతి గొబ్బెమ్మలతో తీర్చిదిద్దారు. 66 మంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని సంక్రాంతి పండుగ వైభవాన్ని చాటారు. ఈ పోటీల్లో వై. జయ అనే మహిళ ప్రథమ బహుమతి, సుకన్య (ద్వితీయ బహుమతి), హిమబిందు (తృతీయ బహుమతి) సాధించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ నిర్వాహకులు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా ఎర్ర సువర్ణ, భభిత, రాజేశ్వరి, బాల విజయ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు మురుకూరి భాగ్యలక్ష్మి, అధ్యక్షులు పాత భాస్కర్ ,క్షేత్ర ఇన్చార్జి పూదరి సత్యనారాయణ, హిందు ఉత్సవ సమితి వ్యవస్థాపకులు కోడి రమేష్, అధ్యక్షులు కంటే వాడ నగేష్, ప్రధాన కార్యదర్శి బాల సంతోష్, కోశాధికారి సూరం లక్ష్మీ నారాయణ, మాతృ భారతి సభ్యులు, ప్రబంధ కారణి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



ప్రథమ బహుమతి దక్కించుకున్న సంక్రాంతి చుక్కల ముగ్గు






## నిరుద్యోగులపై బీఆర్ఎస్‌ది

# కపట ప్రేమ

## పదేళ్లు వంచించిన చరిత్ర



**లీకేజీలతో లక్షలాదిమంది నిరుద్యోగుల ఉసురుతీసింది బీఆర్ఎస్‌కాదా?**

**వారి మొసలి కన్నీరు చూసి తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది**

**అప్పుడు 'అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీ' గుర్తుకు రాలేదా?**

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ భర్తీ విషయంలో పారదర్శకతకే పెద్దపీట వేశాం**

**నా మాటలను కావాలనే వక్రీకరణ,దుష్ప్రచారం**

**ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఫైర్**

**"నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పదేళ్ల కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారం చేసిన మీరు.. ఇవాళ మొసలి కన్నీరు కారుస్తుంటే మిమ్మల్ని చూసి యావత్తు తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది' అని శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు.**

**జనోదయ : :హైదరాబాద్:**

నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పదేళ్ల కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారం చేసిన మీరు.. ఇవాళ మొసలి కన్నీరు కారుస్తుంటే మిమ్మల్ని చూసి యావత్తు తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది' అని శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు. అశోక్ నగర్ లైబ్రరీ సాక్షిగా పదేళ్లు నిరుద్యోగులను వంచించిన చరిత్ర మీది కాదా...? నాడు నోటిఫికేషన్ల పేరుతో ఊరించి, పరీక్షల పేరుతో వేధించి, నిరుద్యోగుల యవ్వనాన్ని రోడ్ల పాలు చేసింది మీరు కాదా...? అని ప్రశ్నించారు. అధికారం పోగానే మీకు నిరుద్యోగులు గుర్తొచ్చారా...? రాజకీయం కోసం బురద చల్లడం మానేసి, మేము ఇచ్చిన అపాయింట్మెంట్ ఆర్డర్లను ఒకసారి లెక్కపెట్టుకోండి. అప్పుడు తెలుస్తుంది దమ్ము ఎవరిదో.. మోసం ఎవరిదో! అని మంత్రి శ్రీధర్ సవాల్ విసిరారు. టీజీపీఎస్సీ క్వశ్చన్ పేపర్లను పప్పుబెల్లాల్లా బజార్లో పెట్టి అమ్ముతుంటే... కళ్ళు అప్పగించి చూసింది మీరు కాదా? 'లీకేజీ'లతో లక్షలాది మంది నిరుద్యోగుల ఉసురు పోసుకున్న పాపం మీది కాదా?అని ప్రశ్నించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థత మీది. రెండు సార్లు ప్రిలిమ్స్ రద్దు కావడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక వేదనకు గురయ్యారు. అప్పుడెందుకో మాట్లడలేదు...? అని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. మేము అధికారం లోకి రాగానే ఉద్యోగ భర్తీని మీలా 'లైట్ణగా తీసుకోలేదు. ఒక 'పవిత్ర కార్యం'గా తీసుకున్నాం. ఎక్కడా ఎలాంటి లీకేజీలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఇప్పటికే 70 వేల మందికి ప్రభుత్వోద్యోగాలు కల్పించి.... 'తెలంగాణ రైజింగ్ణలో భాగస్వామ్యం చేశాం. ప్రభుత్వోద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ మీకు చేతకాక చేతులెత్తేస్తే... మేం విజయవంతంగా నిర్వహించాం. అది వాస్తవం కాదా...? గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4 అపాయింట్ మెంట్ ఆర్డర్లను ఇచ్చాం. ఇది వాస్తవం కాదా...? త్వరలోనే గ్రూప్ 3 అపాయింట్ ఆర్డర్లను కూడా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అది నిరుద్యోగుల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నా కమిట్ మెంట్ అని హితవు పలికారు. నేను శాసన మండలిలో అన్న మాటలను కొందరు కావాలనే పనిగట్టుకుని వక్రీకరిస్తున్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం మిమ్మల్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ... నేను ఆ మాట అన్నది మిమ్మల్ని తక్కువ చేయడానికి కాదు. తెలంగాణ భవిష్యత్తు మీరే. ప్రభుత్వోద్యోగాల భర్తీని మేం మొక్కుబడిగా తీసుకోలేదు. ఒక బాధ్యతగా తీసుకున్నాం. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు... మాట నిలబెట్టుకుంటున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలను చిత్తశుద్ధితో భర్తీ చేస్తున్నాం అని వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది నిరుద్యోగులున్నారు. ఓవైపు ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేస్తూనే... మరోవైపు పరిశ్రమల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించి ప్రైవేట్ రంగంలోనూ తెలంగాణ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నాం. 'జాబ్ క్యాలెండర్ణ విషయంలో మా ప్రభుత్వం క్లియర్ కట్ గా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేదు. ఈ విషయంలో శాస్త్రీయబద్ధంగా ముందుకు వెళ్లాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని మంత్రి దుద్దిళ్ల తెలిపారు. నేను ఒక్కటే చెబుతున్నా.... మా ప్రభుత్వ చేతల్లో నిబద్ధత ఉంది. మీ పట్ల మాకు బాధ్యత ఉంది. మీ కష్టం విలువ మాకు తెలుసు. రాజకీయ నిరుద్యోగుల మాటలు నమ్మి మోసపోకండి. వారి ఊబిలో చిక్కి... వారి రాజకీయ క్రీనీడలో భాగస్వామ్యం కాకండి. మీ భవిష్యత్తుకు మాది భరోసా. కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# నోటిఫికేషన్లు ఏవీ అని నిలదీసినందుకు లాఠీఛార్జా?

### కేటీఆర్ మండిపాటు

**వాస్తవం:హైదరాబాద్:**

హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో గురువారం నిరుద్యోగ విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. నోటిఫికేషన్లు ఏవీ అని నిలదీసినందుకు నిరుద్యోగులను దారుణంగా తిడుతూ.. ఘోరంగా లాఠీ చార్జి చేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో మనూ విద్యార్థులతో భేటీ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. రెండు లక్షల ఉద్యోగాలు ఇష్టమని చెప్పి ఎందుకు రాహుల్ గాంధీ ఫోజు కొట్టిండని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు తీస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. ఉద్యోగాలేవని నిలదీశారు. రాహుల్ గాంధీ విద్యార్థులతో మాట ముచ్చట పెట్టి ఉద్యోగాల పేరుతో మోసం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ అంశంపైన స్పందించి ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు వేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఈరోజు విద్యార్థుపై పోలీసులతో దాడులు చేయిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో బట్టల దుకాణం, సినిమా థియేటర్ ప్రారంభోత్సవానికి రేవంత్ రెడ్డి పోతున్నాడని విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషనులు తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి నుంచి ఆరేడు పోలీస్ స్టేషన్లు తిప్పి విద్యార్థులను నిరుద్యోగ యువకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



# లేబర్ కోడ్లు రద్దు చేయాలి

## సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి

**జనోదయ, మందమర్రి జనవరి 9:**




కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా పూర్తిగా రద్దు చేయాలని ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఈనెల 17,18 తేదీలలో జరుగనున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) 17వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రామకృష్ణాపూర్ సివిల్ డిపార్ట్మెంట్, ఏరియా ఆసుపత్రిలలో శుక్రవారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కలుగు నష్టాలపై మరింత అవగాహన కల్పించే విధంగా రాష్ట్ర మహాసభలు ఉంటాయని, కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై వినూత్న పద్ధతులలో పోరాటాల రూపకల్పన చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున లేబర్ కోడ్ లపై కేరళ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్ లు అమలు చేయమని తీర్మానం చేసి కేంద్రానికి పంపి తమ చిత్తశుద్ధిని చాటు కోవాల న్నారు. రెండు సంవత్సరాల సర్వీస్కు ముందు మెడికల్ బోర్డు కు పెట్టుకోమని చెప్పిన యాజమాన్యం రిటైర్మెంట్ దగ్గరికి వస్తున్నా ఇప్పటివరకు మెడికల్ బోర్డుకు పిలవకపోవడం వలన కార్మికుల అబ్సెంటీజం పెరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు సం ఘం 150 మస్టరులు చేయని వారికి ఇంక్రిమెంట్ల కటింగ్, డిస్మిస్ చేయ డాన్ని నిలిపి వేశామని చెప్పినప్పటికి సర్కులర్ ఇవ్వకపోవడం వలన ఇంక్రి మెంట్ కటింగ్, డిస్మిస్ లెటర్లు వస్తున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లిన సిబ్బందికి ఓ డి మస్టరు ఇవ్వక నష్టపోయారని మళ్ళీ మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నం దున ఇప్పటికైనా యాజమాన్యం ఎన్నికలలో పాల్గొన్న సిబ్బందికి ఓడి మస్టర్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ వడ్లకొండ ఐలయ్య, సత్యనారాయణ, కార్యదర్శులు ఎండి అమీర్, రాహుల్, ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రెటరీ శ్రీ కాంత్, దేవేందర్ అసిస్టెంట్ సెక్రటరీ దేవేందర్,నవీన్ పాల్గొన్నారు.

# కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలి

## -హెచ్ఎంఎస్ నాయకుల డిమాండ్ -




**జనోదయ,మందమర్రి జనవరి 9:**

సింగరేణిలో గుర్తింపు సంఘం కాల పరిమితి ముగిసి పోవడంతో అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని హెచ్ఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, కేకే ఓసిపీ మేనేజర్ రామరాజుకు వేరువేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని సంఘాలకు సమాన హోదా కల్పించాలన్నారు.సింగరేణిలో గత డిసెంబర్ 27న గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసిందనీ వారు గుర్తు చేశారు. సింగరేణిలో తక్షణమే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే ఎన్నికలు నిర్వహించే వరకు పోటీ చేసిన అన్ని సంఘాలకు సమాన హోదా కల్పించి కార్మిక సమస్యలపై చర్చించే అన్ని అధికారిక సమావేశాలకు అన్ని సంఘాలను ఆహ్వానించి చర్చించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ వెల్డి సుదర్శన్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బెద్దల విజయ్ కుమార్, నాయకులు పుల్లూరి మహేష్, కెకె ఓసిపి పిట్ కార్యదర్శి మౌనికలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ

# గమ్యస్థానాలకు చేరడమే లక్ష్యం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**జనోదయ, వరంగల్ క్రైమ్, జనవరి 9:**




ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ క్షమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే మనందరి లక్ష్యంగా మార్చుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపు నిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకోని నగర ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం కోసం వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరయి ర్యాలీ ప్రారంభించిన అనంతరం పోలీస్ కమిషనర్ సైతం అధికారులు, సిబ్బందితో కలిసి హెల్మెట్లను ధరించి బైక్ ర్యాలీ పాల్గొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన హన్మకొండ చౌరస్తా, ములుగు రోడ్, యం.జి.యం, పోచమ్మమైదానంలోని ఎస్.ఆర్ కళాశాల వరకు కొనసాగింది. అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్య మారిందని, ముఖ్యంగా ఈ ప్రమాదాలు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడమే కారణరమవుతోందని అన్నారు.

**హత్యల కన్నా రోడ్డు ప్రమాదాలే ఎక్కువ...**

ప్రధానంగా హత్యల కన్నా రోడ్డు ప్రమాదాల కారణంగా మరణించిన వారి సంఖ్య అధికమని, పోలీసులు, ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపడితే కొద్ది వరకు రోడ్డు ప్రమాదాలను నివారించగలం కాని వాహనదారులు తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి ట్రాఫిక్ నిబంధనలను పాటించడం అవలంబిస్తే ప్రస్తుతం జరిగే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టగలమని వివరించారు. గత ఏడాది వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన రొడ్డు ప్రమాదాల కారణంగా 450కు పైగా మృత్యువాత పడ్డారని, అలాగే తోమ్మిడి లక్షల మంది వాహనదారులకు హెల్మెట్ ధరించని కారణంగా జరిమానాలు విధించడం జరిగిందని. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపటం కారణంగా వాహదారుని తో పాటు ఇతరులు సైతం రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, మైనర్లను వాహనాలను అందజేయవద్దని, కారు నడిపే సమయంలో తప్పని సరిగా సీట్ బెల్ట్ ధరించడంతో ఇతర ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షతంగా మీ ఇంఢ్లకు చేరుకోవాలని సూచించారు.

**మత్తు పదార్థాల బారిన పడవద్దు...**

రోడ్డు భద్రతతో పాటు, ప్రస్తుత రోజుల్లో మత్తుపదార్థాలు, సైబర్ నేరాలు సైతం ప్రస్తుతం మనందరి ముందు పెద్ద సమస్యని, యువత మత్తు పదార్థాల జోలికి పోవద్దని, వాటిని వినియోగించడం ద్వారా భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తం వుండాలని, తప్పుడు ప్రకటనలు, ఉచితాలు, ఉద్యోగాలు, లక్కీడ్రా, డిజిటల్ అరెస్టులను ప్రజలు నమ్మవద్దని, ఎవరైన సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 నంబర్కు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమములో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, వరంగల్ ఏ.ఎస్పీ శుభం, అదనపు డిసిపిలు ప్రభాకర్ రావు,శ్రీనివాస్,సురేష్కుమార్, ఏసిపి సత్యనారాయణ,ప్రశాంత్ రెడ్డి, సురేంద్ర,నాగయ్య, జాన్ నర్సింహులతో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న,సుజాతతో పాటు నగరానికి చెందిన ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు,ఎస్.ఐలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో నల్ల బ్యాడ్జీలు ధరించి

# పాత్రికేయుల నిరసన



**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 9:**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎన్ టివి రిపోర్టర్ అందుగుల రమేష్ను అసభ్యంగా దూషించిన మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ నాయకులు కారుకూరి రాంచందర్ పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద పాత్రికేయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూఎన్ టీ వి రిపోర్టర్ అందుగుల రమేష్కు ఫోన్ చేసి పత్రికల్లో రాయలేని విధంగా బూతులు తిట్టడం అమానుషమన్నారు. అసభ్యంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు కారుకూరి రాంచందర్ పై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాత్రికేయులు పులియాల రాజు, ఉప్పులేటి లక్ష్మణ్, కోల వెంకటేష్, వికాస్ యాదవ్, తణుకు కృష్ణమూర్తి, కొలిపాక శ్రీనివాస్, దాసరి తిరుపతి, మేకల భీమన్న, ఇడిదివేని రాధాకృష్ణరావ్, నగరం నిరంజన్, బడుగు శ్రీనివాస్, కలువల ప్రతాప్, మోసం శ్రీనివాస్, గరిగే వేణుగోపాల్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు కారుకూరి రాంచందర్ పై బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పాత్రికేయులు ఫిర్యాదు చేశారు.

# ఆర్టీసీ బస్సు సేవలను వినియోగించుకోవాలి

**సర్పంచ్ మాలోత్ మాలి ఉమ్లా**

**జనోదయ,మరిపెడ, జనవరి 9:**



నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ మండలంలోని పాంబండ తండా సర్పంచ్ మాలోత్ మాలి ఉమ్లా అన్నారు.బస్సు గ్రామానికి చేరుకోగా సర్పంచ్ మాలి ఉమ్లా,తండా పెద్దలు, నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలి ఉమ్లా మాట్లాడుతూ.. ఉదయం మహబూబాబాద్ నుండి బయలుదేరిన బస్సు కురవి, మరిపెడ, గిరిపురం క్రాస్ రోడ్, పాంబండ తండా, తాళ్ళ ఊకల్, తానంచర్ల మీదుగా సూర్యాపేటకు చేరుకుంటుంది. అలాగే మధ్యాహ్నం సూర్యాపేట నుండి బయలుదేరిన బస్సు నూతనకల్, తానంచర్ల, తాళ్ళ ఊకల్, పాంబండ తండా, గిరిపురం క్రాస్ రోడ్, మరిపెడ బంగ్లా మీదుగా మహబూబాబాద్‌కు చేరుకుంటుంది. ఉదయం, మధ్యాహ్నం,సాయంత్రం పాంబండ తండా మీదుగా మహబూబాబాద్ నుండి సూర్యాపేటకు, అలాగే సూర్యాపేట నుండి మహబూబాబాద్‌కు బస్సు సర్వీసు నడుస్తుందని తెలిపారు.ఈ బస్సు సర్వీస్‌ను గ్రామస్తులు, తండా వాసులు, పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టిసి బస్సు ఏర్పాటుతో మరిపెడ మండలంలోని పాంబండ తాండవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు ఇరానీ, వార్డు మెంబర్లు బిచ్చు,నరేష్, బద్రు, అరుణ, సునీత, తండా పెద్దలు రెడ్యా ,నాయకులు గోపి, వెంకన్న,బాలరాజు,రెడ్యా, రవి ,కుమార్, నాగరాజ్ లోకేష్,బాబు,బాలు, మంగ్యా, నరేష్,మల్సూర్,సత్రం, సోమ్లా, నరహరి, లాల్ సింగ్, యుగంధర్, వీరన్న తండా పెద్దలు పాల్గొన్నారు.

# గంగాధరలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ



**గంగాధర, జనోదయ జనవరి 09:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2వ సీఎం కప్ టోర్నమెంట్ సన్నాహక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న టార్చ్ ర్యాలీ శుక్రవారం గంగాధర మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, గ్రామ యువకులు గంగాధర గ్రామం నుంచి గంగాధర బ్లాక్ వరకు టార్చ్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గంగాధర గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న పాల్గొని మాట్లాడుతూ, “రూరల్ టు గ్లోబల్ నినాదంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం కప్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థులు, యువత క్రీడల్లో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, క్రీడల్లో రాణించి గ్రామానికి, మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ గౌడ్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి. అనిత కుమారి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రమేష్, మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాబు శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు పి. రాజబాబు, ప్రవీణ్, తాళ్ల సుమంత్, మంత్రి మహేందర్ పాల్గొని టార్చ్ ర్యాలీని విజయవంతం చేశారు.

# మేడారం అభివృద్ధిపై సీఎం ప్రత్యేక శ్రద్ధ

**ప్రపంచ చరిత్రలో**
**ప్రత్యేక మైలు రాయిగా మేడారం**
**వన దేవతల ఘన కీర్తి**
**ప్రపంచానికి తెలుస్తుంది**
**గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు**
**ప్రతిబింబించేలా పునరుద్ధరణ**
**మంత్రి సీతక్క వెల్లడి**



**జనోదయ, మేడారం, జనవరి 9:**

వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలని,గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ జరుగుతున్నదని,ప్రపంచానికి ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారని, మేడారం అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.శుక్రవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం హరిత హోటల్‌లో మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, లతో కలిసి మీడియా ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయల నిధులతో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. మేడారం జాతరలో శాశ్వత ప్రాతిపాదికన జరుగుతున్న అభివృద్ధి పనులు, జాతర నిర్వహణ అంశాలు ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు.భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా, ఇంటి ఇలవేల్పులుగా సమ్మక్క సారలమ్మ దేవతలు ప్రసిద్ధి చెందారని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమి వెన్నెల వెలుగులలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ జిల్లా అధికారుల గౌరవ వందనంతో గిరిజన నృత్యాలతో వన దేవతలు గద్దెల పైకి రావడం తో భక్త జనం భక్తి పారవశ్యం తో పులకరిస్తారని పేర్కొన్నారు.ఈ మహద్భుత ఘట్టం ఆవిష్కృతం కోసం కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని తెలిపారు.గద్దెల పునరుద్ధరన ముఖ్యమంత్రి చేతుల మీదుగా 19వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ,18వ తేదీ సాయంత్రం ముఖ్యమంత్రి మేడారం చేరుకుంటారని, గద్దెల పునరుద్ధన ప్రారంభ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**పూజారుల అనుమతితోనే నిర్వహణ...**



ఆలయ పునరుద్ధన విషయంలో గిరిజన పెద్దలతో, పూజారులతో, ఆదివాసి సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని , అందరి సమ్మతి, సంతకాలతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.జాతరలో ప్రస్తుతం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని , జాతర సమయంలో 30వేల మంది సిబ్బంది, జాతర అనంతరం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు.జాతర ప్రాంతాన్ని 8 జోన్స్ గా, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్ లో 8 మంది అధికారులు ఉంటారని అన్నారు.తదనంతరం జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ మాట్లాడుతూ... మేడారం జాతర సమయంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తాడ్వాయి - మేడారం ,పసర - మేడారం రహదారుల వెంట ప్రతి 2 కిలోమీటర్లకు ఒక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతర నిర్వహణ కోసం సుమారు 20 మంది ఐపీఎస్ అధికారుల సేవలను వినియోగించుకుంటామని, భక్తులకు సేవలు అందించడానికి స్థానిక యువత సిద్ధంగా ఉన్నారని, వాహనాల పార్కింగ్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు. జాతర పరిసరాలను 450 సీసీ టీవీ, 20 ప్రత్యేక డ్రోన్స్ నిఘాతో పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్ ద్వారా గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం 20కి పైగా డ్రోన్‌లను ఉపయోగిస్తూ, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని వివరించారు. అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హీట్ మ్యాప్ టెక్నాలజీ ద్వారా అధిక జనసాంద్రత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో జన సమూహ నియంత్రణ మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, వరంగల్ ములుగు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ చేసిన

# మేడిపల్లి సర్పంచ్ దాస్



**జనోదయ,మేడిపల్లి,జనవరి 09**

మేడిపల్లి మండల కేంద్రంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ దాస్ నిర్వహించారు. మహిళా సంఘాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. మండలంలోని వివిధ మహిళా సంఘాలకు చెందిన సభ్యులకు ఆయన స్వయంగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాస్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు వచ్చి స్వయం ఉపాధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. మహిళా సంఘాలు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి బలోపేతానికి స్థానిక పాలక సంస్థలు ఎల్లప్పుడూ సహకరిస్తాయని భరోసా ఇచ్చారు.చీరల పంపిణీ కార్యక్రమం మహిళల్లో ఆనందం, ఉత్సాహాన్ని నింపిందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, సంక్షేమంపై అవగాహన కల్పించడంలో కూడా దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సీఏలు భార్గవి రామ, ఫీల్డ్ అసిస్టెంట్ సంగీత, గాడి పెల్లి బాబు, కో-ఆప్షన్ ఆన్సర్‌తో పాటు పలువురు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో మహిళలు సర్పంచ్ దాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 .... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673

# కేజిబివిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జనోదయ : జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శుక్రవారం మల్యాల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజిబివి) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, వసతులు, నిర్వహణ విధానాలను ఆయన సవివరంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఆ దిశగా ఉపాధ్యాయ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు.తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా స్థాయిని తెలుసుకున్నారు. బోధన మరింత సమర్థవంతంగా ఉండేలా ఆధునిక పద్ధతులు అనుసరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కేజిబివి పాఠశాలలు గ్రామీణ ప్రాంత బాలికలకు విద్యలో ముందడుగు వేసేలా చేస్తున్నాయని తెలిపారు. పాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, పాఠశాల ప్రారంభం నుంచి ముగింపు వరకు విద్యార్థులపై పూర్తి దృష్టి పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హాస్టల్ వసతులు, భోజన నాణ్యత, పరిశుభ్రత అంశాలపై కూడా ఆయన ఆరా తీశారు. విద్యార్థులకు అందించే ఆహారం పోషక విలువలతో ఉండాలని, వంటగది, మరుగుదొడ్లు శుభ్రంగా



ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పాఠశాల రికార్డులు, హాజరు పట్టికలు, విద్యా సంబంధిత పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు.ఈ తనిఖీలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యా అధికారి కె. రాము, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో పాఠశాల సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.


# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**చింతకుంట చెరువులో 22 వేల ఉచిత చేప పిల్లలు విడుదల**

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఉపాధి కల్పన లక్ష్యంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువులో 22 వేల చేప పిల్లలను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మోతే మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా సహకార సంఘం సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, చెరువుల రక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చెరువుల పరిరక్షణలో మత్స్య సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చెరువుల ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లను కాపాడటం అందరి బాధ్యతని స్పష్టం చేశారు. గొలుసుకట్టు చెరువుల ఆక్రమణల కారణంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు అధికారులు చొరవ చూపాలని కోరారు.చెరువు కట్ట ప్రాంతాల్లో రైతులు కొంత భూమిని విడిచి సాగు చేస్తే కట్టలకు నష్టం వాటిల్లకుండా ఉంటుందని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా ద్వారా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చెరువులపై పూర్తి హక్కులను గంగపుత్రులు, ముదిరాజ్‌లకు కల్పించామని గుర్తు చేశారు. గంగపుత్రుల భద్రత, ఉపాధి కోసం ప్రభుత్వం సేఫ్టీ జాకెట్లు, మోపెడ్‌లు, బోట్లు, టాటా ఏసీలు, వలలు వంటి పరికరాలు అందిస్తోందని తెలిపారు. బీట్ బజార్ మార్కెట్‌లో చేపల మార్కెట్ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 89 మహిళా మత్స్య సహకార సంఘాలు ఉండగా, జగిత్యాలలో 10 సంఘాలు ఉన్నాయని తెలిపారు.గంగపుత్రులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మార్కెటింగ్‌తో పాటు మహిళల భాగస్వామ్యం పెరిగితే లాభాలు మరింతగా పొందవచ్చని సూచించారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఈ ప్రభుత్వం ప్రతి నెల రూ.6 వేల కోట్ల వడ్డీ చెల్లిస్తూ కూడా సంక్షేమ పథకాలను కొనసాగిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, నాయకులు అడువల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు బాలే శంకర్, మేక పద్మావతి పవన్, ఎఫ్‌సీఎస్ అధ్యక్షులు గుమ్ముల అంజయ్య, కార్యవర్గ సభ్యులు రాజేశం, మోతే నాయకులు జుంబర్తి శంకర్, ఆరుముల్ల శంకర్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# మేడిపల్లి విద్యార్థులకు మోడీ గిఫ్ట్ సైకిళ్లు పంపిణీ

**జనోదయ, మేడిపల్లి, జనవరి 09**

కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రతిష్టాత్మక "మోడి గిఫ్టు కార్యక్రమం మేడిపల్లి మండలంలో విజయవంతంగా జరిగింది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో వల్లంపల్లి, కల్వకోట, కొండాపూర్, మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది.విద్యార్థులు సురక్షితంగా పాఠశాలలకు చేరుకోవడంతో పాటు చదువుపై ఎక్కువ దృష్టి పెట్టే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ప్రధాన అతిథిగా వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. డాక్టర్ వికాస్ గారు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదని, ప్రధాని నరేంద్ర మోడి మార్గదర్శకత్వంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు సమాన విద్యా అవకాశాలను కల్పించడం, దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులను తగ్గించడం లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో పార్లమెంట్ కో-కన్వీనర్ దశరథ్



రెడ్డి, మండల అధ్యక్షులు సురేష్, శివ కుమార్, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు

# రూ.83.12 లక్షల చెక్కులు పంపిణీ

**ప్రభుత్వం బాధితులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటుంది: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ఇటీవల కొండగట్టులో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 83 లక్షల 12 వేల ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం, జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, లక్షలాది రూపాయలు అప్పులు చేసి వ్యాపార సామాగ్రి తెచ్చుకున్న దుకాణదారులు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఘటనను దృష్టిలో ఉంచుకుని ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ప్రమాద విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జిల్లా అధికారుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించామని తెలిపారు. బాధితులను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి నుంచి రూ. 83.12 లక్షలు, విద్యుత్ సంస్థ ద్వారా రూ. 29 లక్షలు, డీఆర్‌డీఓ ద్వారా మరో రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందించామని మంత్రి వివరించారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారు మళ్లీ యథవిధిగా వ్యాపారం కొనసాగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో కూడా పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా రాజరాజేశ్వర స్వామి దేవాలయం, కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాలను టెంపుల్ సిటీ కారిడార్‌గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కొండగట్టు గిరి ప్రదక్షణ మార్గం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం తమకు కొత్త ఊపిరి పోసిందని బాధితులు తెలిపారు.



## భీమారం మండలంలో 6 కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ బిగింపు



**జనోదయ : భీమారం, జనవరి 09**

జగిత్యాల జిల్లా భీమారం మండలం మన్నెగూడెం సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా మెరుగుదల కోసం నూతనంగా ఆరు ట్రాన్స్ఫార్మర్స్ బిగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమాన్ని కోరుట్ల రూరల్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ బి. రఘుపతి, మన్నెగూడెం సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బండారి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భీమారం మండలంలోని వివిధ ప్రాంతాలకు అనుగుణంగా కొత్త ట్రాన్స్ఫార్మర్స్ అమరిక చేయడం జరిగింది. భీమారం ప్రాంతంలో 125(ఎల్) కే వి ఏ, దేశాయిపేటలో 163 కే వి ఏ మరియు 1100 కే వి ఏ, వెంకట్రావుపేటలో 125(ఎల్) కే వి ఏ, మన్నెగూడెంలో 2లి25(ఎల్) కే వి ఏ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ఏ. హరిప్రసాద్, లైన్‌మెన్ గణేష్, సురేష్, రంజిత్, జలందర్ పాల్గొన్నారు. అలాగే, స్థానిక గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులు కూడా హాజరై ఈ కార్యక్రమంలో హర్షాన్ని వ్యక్తపరిచారు. ట్రాన్స్ఫార్మర్స్ బిగింపుతో భీమారం, దేశాయిపేట, వెంకట్రావుపేట, మన్నెగూడెం ప్రాంతాల్లో వేసవిలో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా, నిరంతరాయంగా ఉండేలా ఏర్పాట్లు చేశారు. దీని ద్వారా రైతులు, విద్యార్థులు, వ్యాపారులు మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి విద్యుత్ సమస్యలు లేకుండా సేవలు అందుతాయి. ఇంజనీర్‌లు, లైన్‌మెన్‌లు మరియు స్థానిక అధికారులు సమన్వయంగా పనిచేయడం వల్ల ఈ కార్యక్రమం సజావుగా పూర్తయింది. స్థానికులు కొత్త ట్రాన్స్ఫార్మర్స్ ద్వారా విద్యుత్ నిలకడ, భద్రతా అంశాల పరిరక్షణ పెరుగుతుందని తెలిపారు. ఇది గ్రామీణ ప్రాంత అభివృద్ధిలో కీలకంగా మారుతుందని, భవిష్యత్తులో కూడా ఈ విధమైన ఆధునిక సదుపాయాలను మరింత విస్తరించడానికి ఎలక్ట్రిసిటీ శాఖ కృషి చేస్తుందని పేర్కొన్నారు. మొత్తానికి, భీమారం మండలంలోని విద్యుత్ మౌలిక సదుపాయాలను పటిష్టం చేయడానికి ఈ నూతన ట్రాన్స్ఫార్మర్స్ బిగింపు ఒక కీలక చర్యగా నిలిచింది, రాబోయే వేసవి కాలంలో ఎటువంటి విద్యుత్ సమస్యలు ఎదుర్కోకుండా స్థానికులకు విద్యుత్ సేవలు అందేలా చేయబడింది.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 9:**

కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ పిలుపు మేరకు శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల భక్తి ప్రాథమికోన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఎస్ యూటీఎఫ్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజా వేణు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే సర్వీస్ లో ఉన్న టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ ఈ పి 2020 విధానాన్ని రద్దుచేసి, ఎస్ జి టి లకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10వ తేదీన దేశ ప్రధాని, రాష్ట్రపతి కి మెమోరాండం పంపించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 5న చలో పార్లమెంట్ ప్రదర్శనను విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. లక్ష్మి, ఉపాధ్యాయులు వసంత, తిరుపతయ్యలు పాల్గొన్నారు.